# హైదరాబాద్ వార్త



## బూత్ కమిటీలను పటిష్టపరచాలి : కర్ణాటక ఎమ్మెల్యే

**మూసాపేట, ఆగస్ట్ 31, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ప్రభాస్ యోజనలో భాగంగా బూతు కమిటీలను పటిష్టపరచాలని కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు పిలుపునిచ్చారు. గురువారం గోకుల్ ఫ్లాట్స్‌లోని కొత్త రుచులు హోటల్‌లో బిజెపి శ్రేణులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్ణాటకలోని రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతీ బూతుల్లో బూతుకు 10 మంది చొప్పున ఖచ్చితంగా కమిటీ సభ్యులను పటిష్టం చేయాలన్నారు. బూత్ కమిటీలో అన్ని డివిజన్‌లో బిజెపి సభ్యులతో బూతు కమిటీలు పటిష్టంగా ఏర్పడే వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం వదిలి వెళ్లనని తెలిపారు. పై స్థాయిలో పనిచేసే నాయకులు వేరే పని పెట్టుకోకూడదని మునిరత్నం నాయుడు తెలియజేశారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి భారత రాష్ట్ర సమితికి మాత్రమే పోటీ ఉందని కాంగ్రెస్ పార్టీ కనుచూపుమేరలో లేదని ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు డిపాజిట్ రాదన్నారు. కార్యక్రమంలో మాధాపూర్, కొండాపూర్ డివిజన్ల ఇంచార్జీలు డాక్టర్ కొరదాల నరేష్ మాట్లాడుతూ శేరిలింగం పల్లి నియోజకవర్గంలో బిజెపి ఖచ్చితంగా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి గెలిచి భారతీయ జనతా పార్టీకి కానుక ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మువ్వ సత్యనారాయణ, యోగానంద్, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, జిల్లా కార్యదర్శి హరి కృష్ణ, బీసీ మోర్చా అధికార ప్రతినిధి ప్రభాకర్ యాదవ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ రాధాకృష్ణ, డివిజన్ అధ్యక్షులు చారి, ఆంజనేయులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరవుతున్న మునిరత్నం నాయుడు

## మణికొండలోని పార్కులను సందర్శించిన ప్రమీల సత్పతి

**నార్సింగి, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపల్ పరిధిలోని పార్కులు, వైకుంతదామాలను గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిణి ప్రమీల సత్పతి సందర్శించారు. మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌లతో కలిసి అధికారిణి మున్సిపల్ పరిధిలోని ఎల్ఐసి పార్కు, సర్ధార్ వల్లాభాయ్ పటేల్ నర్సరీ, ఫ్రీడమ్ పార్కు, వైకుంతధామాలను సందర్శించారు. అక్కడున్న పరిసరాలను పరిశీలించారు. సర్ధార్ వల్లాభాయ్ పటేల్ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రమీల సత్పతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో భాగస్వాములు కావాలని సూచించారు. స్వచ్ఛమైన వాతావరణంను మనుషులు తమ విలాసాల కోసం కలుషితం చేస్తున్నారని, ప్రకృతిలోని ఇతర పశు,పక్ష్యాదులు నేటికీ ప్రకృతి సిద్ధంగానే జీవిస్తున్నాయన్నారు. సాధ్యమైనంత వరకు ప్రకృతిసిద్ధంగా జీవించేందుకు అలవాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. నగరీకరణ పేరుతో పెద్ద ఎత్తున చెట్లను తొలగించి భారీ బవంతులు కట్టుకోవడం జరిగిందనీ, అందరూ వారి వారి ఇళ్ల ముందు మొక్కలు నాటుకొని మూడేళ్ల పాటు సంరక్షించుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యతాయుతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, డిఇ దివ్యజ్యోతి, మేనేజర్ రమేష్, కౌన్సిలర్ పద్మారావ్, ఆలస్యం నవీన్ కుమార్, శ్రీకాంత్‌స్వామి, స్వేతా రవికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్కులను పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ప్రమీల సత్పతి తదితరులు

## తడిసి మోపెడు..!

### మూడు నెలల వరకు వ్యయ ప్రయాసలు తప్పవంటూ కంగారు



హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో జనంలో మమేకమయ్యేందుకు లీడర్లు అన్ని ఎత్తులు వేస్తున్నారు. జనంతో కలిసి సందడి చేసి మీలో ఒకరిమని కలిసి పోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే గ్రేటర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థులకు టికెట్లు దక్కిన ఆనందం నిలవడంలేదు. ఇప్పటి నుంచే చేయాల్సిన ఖర్చు తలచుకొని వారి ఆనందం ఆవిరైందంటున్నారు. ఎన్నికలకు నెల ముందు అభ్యర్థుల్ని ప్రకటిస్తే ఆ నెల రోజులు ఖర్చు చేస్తే సరిపోయేది. మూడు నెలల్లో జరిగే పోలింగ్ వరకు దేనికీ వెనుకాడకుండా ఖర్చు చేయాల్సిందే. కార్యకర్తలు, అభిమానులు నిత్యం వెంట ఉండేలా చూసుకోవాలి. బస్తీలు, కాలనీలు, కులసంఘాల వారిగా సమావేశాలు నిర్వహించాలి. వారందరినీ కలుపుకోవాలి. ఇంటింటికి వెళ్లి తల్లో నాలుకలా మసలుకోవాలి. ఇవన్నీ చేయాలంటే వెంట మందీ మార్బలం, ఆర్భాటం, హడావుడి చేయాల్సిందే. అందుకు కార్యకర్తలకు ఉదయం టిఫిన్ల నుంచి మొదలుపెడితే రాత్రి మందు విందులవరకు ఖర్చు చేయాల్సిందే. నియోజకవర్గాల్లో శుభకార్యాలైనా, మంచైనా, చెడైనా వెళ్లాలి. పేదల కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే వెళ్లి పరామర్శించాలి. ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలి. ఇలా.. రోజుకు మూడు నుంచి ఐదు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని ఓ ఎమ్మెల్యే పేర్కొంటున్నారు. ఆ ఎమ్మెల్యే అన్నట్లుగానే కాకుండా ఇవన్నీ తప్పించుకునే అవకాశాలు లేవు. లేకుంటే వెంట వచ్చే వారుండరు. అభ్యర్థికే బలం లేదనే ముద్ర పడుతుంది. టికెట్ వచ్చేంతదాకా ఒక టెన్షన్..వచ్చాక మరో టెన్షన్ అంటూ బిఆర్ఎస్ అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

ఇకనుంచి ముందు వచ్చేటివన్నీ పండుగలే. వినాయకచవితి, దసరా,దేవి నవరాత్రోత్స వాలు, దీపావళి వంటి ముఖ్యపండుగలే. ఈ పండుగలన్నీ ఎన్నికలలోపు వచ్చేవే. వినాయక మండపాల వద్ద పేరు మారు మోగిపోవాలంటే మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రులు ముగిసేంత వరకు పూజలకు తరగాల్సి ఉంటుంది. మండపాలకు చందాలివ్వాలి. దసరా వేడుకలు నిర్వహించాలి. పండుగల ఇనామ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు విరాళాల కోసం వచ్చే వారి తాకిడి మరింత పెరిగే అవకాశముంది. కాదనకుండా వచ్చిన వారందరికీ ఎంతో కొంత ఇవ్వాల్సిందే. వీధికో వినాయకుడ్ని ప్రతిష్టించనున్న నేపథ్యంలో విరాళాల రూపంలో ఇవ్వాల్సిన మొత్తమూ భారీగానే ఉండనుంది. పైగా ఈ వేడుకల్లో రోజూ అన్నదాన కార్యక్రమాలు కూడా లేకపోలేదు. ఎన్నికల నేపథ్యంలో పెళ్లిల్లు, పుట్టిన రోజులు, మరణాలు, ఇతర కార్యక్రమాలకూ ఆహ్వానం అందితే వెళ్లాల్సిందే. ఉట్టి చేతులతో కాకుండా వెళ్లిన ప్రతిచోట అభ్యర్థి స్థాయికి తప్పకుండా కనీసం ఎంతో కొంత ఇవ్వాలి. ఇక అనారోగ్య సమస్యలు, ఇతరత్రా ఇబ్బందులున్నాయంటూ వచ్చేవారు వందల సంఖ్యలో ఉంటారు.

నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మంది మార్బలం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. వెంట ఎంత ఎక్కువ మంది ఉంటే అంత బలమైన అభ్యర్థి అనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుందని భావిస్తోన్న పలువురు ఆ దిశగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇంతకు ముందు నియోజకవర్గంలో ఏదైనా కార్యక్రమానికి ఎమ్మెల్యే వెళితే ఆయన అనుచరులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు పాల్గొనేవారు. ఇప్పుడు పరిస్థితి రివర్స్ అయ్యింది. అభ్యర్థులే ఫోన్ చేయించి మరీ అందరినీ పిలుచుకోవాల్సిన పరిస్థితి. క్షేత్రస్థాయిలో పని చేయాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. దీంతో నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా మంది మార్బలం ఉండేలా జాగ్రత్త పడాల్సి వస్తోంది. దేనికైనా లక్షలు వెచ్చించాల్సిందే. దీంతో అభ్యర్థిత్వం దక్కిందన్న ఆనందం కంటే ఆర్థిక వనరుల సమీకరణ వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. దీంతో రాజకీయమంటే దనంతో కూడుకున్నదిగా మారిపోయింది.

## సనాతన ధర్మాన్ని రక్షించేదే రాఖి పౌర్ణమి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల

**ఫిల్మ్‌నగర్, ఆగస్ట్ 31, ప్రభాతవార్త :** సనాతన ధర్మాన్ని రక్షించేదే రాఖి పౌర్ణమి అని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. గురువారం రాఖి పౌర్ణమిని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఆధ్వర్యంలో చింతల నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులు సుఖ సంతోషాలతో ఉంటేనే సమాజం నిండుగా ఉంటుందని అన్నారు. సోదర, సోదరీమణుల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని, మహిళామణులు పసుపు, కుంకుమలు నిండుగా ఉండాలన్నారు. రైతులు ఆరోగ్యంగా ఉండాలని చింతల కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వీణారెడ్డి, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీణామాధురి, ప్రధాన కార్యదర్శి నీరజ, నియోజక వర్గం కన్వీనర్ కృష్ణవేణి, సిటీ ఐటీ సెల్ కో కన్వీనర్ జి.రామాంజనేయులు, యువమోర్చా నగర ఉపాధ్యక్షులు అరుణ్, ఆదినారాయణ, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళామనులకు చీరలను, పసుపు కుంకుమలను బహూకరించారు.



చింతల రాంచంద్రారెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు

## 2వ తేదీ నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ



**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో ఎంపిక చేసిన 12వేల లబ్ధిదారులకు 2023 సెప్టెంబర్ 2వ తేదీన డబుల్ బెడ్ర్రూమ్ ఇళ్లను పంపిణి చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సెప్టెంబరు 2 నుంచి మొదటి విడతలో 11వేల 700 ఇళ్లను పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించారు. మొత్తం ఐదు లేదా ఆరు విడతల్లో పంపిణి పూర్తి చేసేందుకు కసరత్తు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు 70వేల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా..మిగితా ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. కుత్బుల్లాపూర్‌లో మంత్రి కెటిఆర్, శేరిలింగంపల్లిలో తలసాని, కొల్లూరులో మంత్రి హరీష్‌రావు, మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్‌లో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రతాపసింగారంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, మహేశ్వరంలో సబిత ఇంద్రారెడ్డి, పాతబస్తీలో మంత్రి మహమూద్ అలీ,రాజేంద్రనగర్‌లో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిలు మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణిలో పాల్గొననున్నారు.



మంత్రి తలసానికి రాఖీలు కడుతున్న మహిళలు

## మంత్రి తలసానికి రాఖీలు కట్టిన మహిళలు

**కంటోన్మెంట్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసం వద్దకు మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని మంత్రి చేతికి రాఖీలు కట్టారు. అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్‌తో పాటు బన్సీలాల్‌పేట్, సనత్‌నగర్, బేగంపేట్, మోండామార్కెట్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు మంత్రికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో కూడా మంత్రికి రాఖీలు కట్టారు.

## కృష్ణాయాదవ్‌కు బ్రేక్

### 3,4వ తేదీల్లో బిజెపిలోకి మరో ముహూర్తం..!



**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ బిజెపిలో చేరిక ఆగిపోయింది. బిజెపి చేరికల కమిటీ చైర్మన్, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ద్వారా బిజెపిలో చేరడానికి కృష్ణాయాదవ్ ప్రయత్నించారు. అయితే బుధవారం ఆయన బిజెపిలో చేరడానికి అన్ని ఏరాట్లు అయ్యాక..చివరి నిమిషంలో ఆయన చేరికకు బ్రేక్ పడింది. అయితే తనను సంప్రదించకపోవడంతో కృష్ణాయాదవ్ చేరికను కిషన్‌రెడ్డి వాయిదా వేశారని ప్రచారం జరుగుతోంది. హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ప్రత్యర్థులుగా కిషన్ రెడ్డి, కృష్ణాయాదవ్ ఉన్నారు. అలాగే బిజెపిలో చేరకముందే అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పోటీచేస్తానని కృష్ణాయాదవ్ ప్రకటించారు. తన సొంత నియోజకవర్గం అంబర్‌పేటపై కృష్ణాయాదవ్ కన్నేయటంతో కిషన్‌రెడ్డి అప్రమత్తమయ్యారు. కాగా ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లివచ్చాక ఈనెల 3, 4వ తేదీల్లో బిజెపిలో తమ నేత చేరబోతున్నారని కృష్ణాయాదవ్ అనుచరులు పేర్కొంటున్నారు.

## ప్రొఫెసర్ శరజ్యోత్స్నారాణికి 'ఆప్తా' ఆహ్వానం

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

15వ అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఏపిటిఏ) సమావేశాలకు కేంద్రీయ విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ విశ్రాంత డీన్ ప్రొఫెసర్ శరజ్యోత్స్నరాణికి ఆహ్వానం లభించింది. అమెరికాలోని అట్లాంటాలో సెప్టెంబరు 1 నుంచి 3వరకు నిర్వహించనున్న ఈ సమావేశాలకు రావాలని అసోసియేషన్ కార్యదర్శి గుదిసేవ విజయ్, భారతదేశ సమన్వయకర్త రంగిశెట్టి రంగబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## రక్షాబంధన్ వేడుకలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సోదరునికి రాఖీ కడుతున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ళ మధ్య ఆప్యాయతా అనురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి తన ఏకైక సోదరుడు నర్సింహారెడ్డి (బాబు)కు రాఖీ కట్టి రక్షా బంధన్ సాంప్రదాయాన్ని చాటారు. బంజారాహిల్స్‌లోని నివాసం ఉంటున్న నర్సింహారెడ్డి తన సోదరి సబితా ఇంద్రారెడ్డి రాఖీ కట్టిన తర్వాత ఆమెకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి సతీమణి, కుమారుడు, కుమార్తె పాల్గొన్నారు.

### బిజెపి నేత నరసింహారెడ్డి పార్టీ నుంచి బహిష్కరణ

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జీ ఇలిటం నరసింహారెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రామంతాపూర్ డివిజన్‌లో బిజెపి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేస్తున్నారని, ఇతర పార్టీలకు తొత్తులుగా మారి పార్టీ వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని సహించేది లేదన్నారు.

### హర్యానా గవర్నర్‌కు రాంగోపాల్‌పేట కార్పొరేటర్ రాఖీ...



బండారు దత్తాత్రేయ కు రాఖీ కడుతున్న కార్పోరేటర్ చీరె సుచిత్రాశ్రీకాంత్

**బేగంపేట ఆగస్టు 31,ప్రభాతవర్త :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ గురువారం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నా,చెల్లెళ్లు,అక్కా తమ్ముళ్ల మధ్య బంధాన్ని తెలియజెప్పే రాఖీ పౌర్ణమి కి ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు.

### నేడు కిస్మత్‌పూర్‌లోని ట్రంప్‌విల్లాస్ రోడ్డు పనులకు శంఖుస్థాపన

**నార్సింగి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ దర్గాలో నూతనంగా వేస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసేందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ విచ్చేస్తున్నారని ఆ పార్టీ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఉదయం తొమ్మిన్నర గంటలకు దర్గా సర్వీస్‌రోడ్డు నుంచి ట్రంప్ విల్లాస్, పూర్ణాగార్డెన్ మీదుగా కిస్మత్‌పూర్ వివేకానంద విగ్రహం 30ఫీట్ల బిటిరోడ్డు పనులు ప్రారంభిస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ స్థలాల్లో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు

### నాయకులతో కుమ్మక్కైన అధికారగణం..? చర్యలు శూన్యం

**నిజాంపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు ఊపందుకున్నాయి. పట్టపగలే నిర్మాణాలు జరుగుతున్న అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులే తమ అనుచరులతో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడి విక్రయిస్తుండడంతో అధికారగణం చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలం పదుల సంఖ్యలో నిర్మాణాలు చోటు చేసుకోవడంతో స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండలం రాజీవ్‌గాంధీనగర్‌లోని సర్వేనంబర్ 291,293లలోని ప్రభుత్వ స్థలాల్లో ఇటీవల అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తమ అనుచరగణంతో కబ్జాల వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఒక పట్టాను చూపుతూ నాలుగైదు గదులను నిర్మిస్తూ ఇష్టారాజ్యాంగా కబ్జాల పర్వం నడిపిస్తున్నారు. నేతలు, అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ స్థలాలను పంచుకు తింటూ ప్రభుత్వ ఆదాయాన్ని తమ ఖజానాలోకి మళ్ళించుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు లేకపోవడం ఇందుకు నిదర్శనంగా పేర్కొంటున్నారు.

**ఒక పట్టా..నాలుగైదు నిర్మాణాలు...**

ప్రభుత్వ స్థలాలను మాయం చేయడంలో కబ్జాదారులు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు. కొందరూ ప్రభుత్వం జారీ చేసిన ఒక పట్టాను అడ్డుపెట్టుకొని నాలుగైదు నిర్మాణాలు చేపడుతున్నారు. మరికొందరూ ఏకంగా నకిలీ పట్టాలను సృష్టిస్తూ తమ కబ్జాల తతంగం నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమచారం. ఈవిషయమై ఫిర్యాదులు వెలితే సంబందిత అధికారులు వారికి పట్టాలు ఉన్నాయంటూ సమాధానం చెబుతున్నారే తప్ప వాటిని పరిశీలించిన ధాఖలాలు లేవని స్థానికులు మండిపడుతున్నారు. విచ్చలవిడిగా కబ్జాల పర్వం కొనసాగిస్తూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న ఏమని పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని పలువురు పేర్కొంటున్నారు.

**ఆక్రమణలకు విద్యుత్ మీటర్లు....**

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలకు విద్యుత్ అధికారులు మీటర్లు జారీ చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా ప్రజాప్రతినిధుల సిఫారసుల మేరకు విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు తమవంతు సహకారం విద్యుత్ అధికారులు సంపూర్ణంగా అందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. దీంతోనే అడ్డగోలుగా మీటర్లు జారీ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నట్లు తెలుస్తుంది.



ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణం





నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 14వ గ్రాండ్ నర్సరీ మేళాను తిలకిస్తున్న ప్రజలు


మర్రి ఆదిత్యా రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

## అన్నాచెల్లెళ్లు ఆనందంగా ఉండాలి : ఆదిత్యారెడ్డి

**బేగంపేట ఆగస్టు 31, ప్రభాతవార్త :** అక్కాచెల్లెమ్మలు జీవితాంతం ఆనందంగా ఉండాలంటూ ఎంసీఆర్‌ఎఫ్ ఛైర్మన్,టీపీసీసీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి ఆకాంక్షించారు. నేడు రక్షాబంధన్ సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని సిటీలైట్ గల్లీ, భోలక్‌పూర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమాల్లో పాల్గొన్న మర్రి ఆదిత్యాకు మహిళలు పెద్దఎత్తున రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన సిటీలైట్ గల్లీలో త్రికాల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు స్వీటు బాక్సులు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చక్రం ప్రభాస్, చందు, సంజయ్, కార్తీక్, కిరణ్, మహేష్, అన్విత్, జ్వతిన్, తారకేష్ పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ముప్పిడికి రాఖీ కట్టిన తెలుగు మహిళా అధ్యక్షురాలు


ముప్పిడి గోపాల్‌కు రాఖీ కడుతున్న తెలంగాణా తెలుగు మహిళా అధ్యక్షురాలు షకీలారెడ్డి

**బేగంపేట ఆగస్టు 31, ప్రభాతవార్త :** రక్షాబంధన్ సందర్భంగా కంటోన్మెంట్ టీడీపీ ఇంచార్జి, అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్‌కు తెలంగాణా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు షకీలారెడ్డి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్కా తమ్ముళ్ల మధ్య ఆత్మీయతకు రక్షాబంధన్ గొప్ప నిదర్శనమని అన్నారు.

**రూ. 100 ఎన్‌టిఆర్ నాణాన్ని కాసానికి అందించిన ముప్పిడి....**

ఇటీవల ఎన్‌టీఆర్ శత జయంతి ని పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించిన దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ రూ. 100 నాణాన్ని కంటోన్మెంట్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జి, టిటీడీపీ అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు అందజేసారు. గురువారం బాలంరాయి నుంచి కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లిన ముప్పిడి గోపాల్ టీటీడీపీ కార్యాలయంలో కాసానికి అందించారు. ర్యాలీలో దళితరత్న రవికుమార్, పరమేష్, వేణుగోపాల్‌రెడ్డి, సాయి ఉన్నారు.

## ఎమ్మెల్యేకి రాఖీ కట్టిన కార్పొరేటర్


మాధవరం కృష్ణారావుకి రాఖీ కడుతున్న కార్పొరేటర్ మహేశ్వరి

**బేగంపేట ఆగస్టు 31, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి రాఖీకట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాధవరంవంటి మనసున్న సోదరుడికి రాఖీ కట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి ఉన్నారు..

## ఘనంగా రంక్షాబంధన్ వేడుకలు

**కూకట్‌పల్లి, ఆగస్ట్ 31, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు పలువురు మహిళలు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీకి వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, పలువురు మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు రాఖీ పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్లకు డివిజన్‌కు చెందిన మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ : సత్యం శ్రీరంగం


సత్యంశ్రీరంగంకు రాఖీలు కడుతున్న మహిళలు

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 31, ప్రభాతవార్త :** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. గురువారం రక్షాబంధన్ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కా ంగ్రెస్ నాయకురాలు డా.సత్యంశ్రీరంగం నివాసంలో కలిసి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, దుర్గారాణి, రాజనోల లక్ష్మీ, పుణ్యవతి, జ్యోతి, రమాదేవి, మారుతీ, రేణుక, జోజోమ్మ, భారతమ్మ, రాధా, విజయలక్ష్మీ, క్రిష్ణవేణి, జ్యోతి, రజిత, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ దొడ్ల

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 31, ప్రభాతవార్త :** రక్షాబందన్ సందర్భంగా గురువారం ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మహిళలకు యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వాసుదేవరావు, మోజెస్, కూర్మయ్య, ప్రకాష్, డివిజన్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ, షేక్ బీబీ, స్వరూపా తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ నివాసంలో రాఖీ పండుగ వేడుకలు

**తార్నాక, ఆగస్టు 31, ప్రభాతవార్త :** నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి నివాసంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలను జరుపుకున్నారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డికి తార్నాక డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అక్కాతమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అన్నారు. అనంతరం మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ అక్కా చెల్లెండ్లకు ఎల్లవేలా అన్నతమ్ముండ్లు అండగా ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో స్మీతా కోటేష్, మల్కారి పద్మ, వనజ, శైలజ, యాగత్రి, సుగంధి, పలువురు మహిళలు పాల్గొన్నారు.


శోభన్‌రెడ్డికి రాఖీలు కడుతున్న బీఆర్ఎస్ మహిళా నేతలు

# తెలుగులో వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి

## తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు


మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** తెలుగులో వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ మూర్తి అని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. బాగ్‌లింగం పల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గిడుగు రామ మూర్తిపంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు 161వ జయంతి వేడుకలు నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు గిడుగు కాంతికృష్ణ, యలవర్తి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సుప్రసిద్ధ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు, నిర్వాహక సంస్థ ప్రధాన కార్యదర్శి కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు మాట్లాడుతూ భాషకు వాడుక అవసరమని, ఏదైనా ఒక విలువైనది అయినా వాడకపోతే లైఫ్ తగ్గిపోతుందని, అలాగే భాష అదేవిధంగా అంతరించిపోయే ప్రమాదం ఉందని, భాష ప్రత్యేకత వాడుకతోనే ఉండదన్నారు. ఎంత విలువైన భాష అయినా, కఠనమైంది అయినా అది సరళమైన శైలిలో ప్రజానీకానికి అందించాలనే భావనతో ముందుకు వచ్చిన మహానుభావులు గిడుగువారు అని అన్నారు. వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాం దాస్ తేజావత్ మాట్లాడుతఊూ గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, విలువను,తెలియజేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని అన్నారు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు అని అన్నారు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది గిడుగు రామమూర్తి అని అన్నారు.

శతచిత్రనిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, ప్రముఖ కవి, విమల సాహితీ సమితి అధినేత డాక్టర్ జల్లి విద్యాధరరావు, తెలం గాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, కవయిత్రి కళా తాటికొండ, కవయిత్రి మంజుల సూర్య, సత్య సంగీత సంస్థ అధినేత ఓంకార్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వివిధ రంగాలకు చెందిన వారికి గిడుగు సాహితీ పురస్కారాలు, జాతీయ సాహితీ పురస్కా రాలు, గిడుగు జీవన సాఫల్య జాతీయ పురస్కారా లను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేమూరి భరత్ మేజర్‌చంద్రకాంత్ చిత్రంలోని చరిత్ర సృష్టించిన పాట 'పుణ్యభూమి నా దేశం' పాటను పాడి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. గిడుగు సీతామహాలక్ష్మి ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.


మైనారిటీ నేత మహమూద్‌కు రాఖీ కడుతున్న పావనీ వినయ్‌కుమార్

## గాంధీనగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ పరిధిలో గురువారం బిజెపి మైనారిటీ మోర్చ రాష్ట్ర నేత ఎండి.మహమూద్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మహమూద్‌కు రాఖీ కట్టి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ పరిధుల్లో రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...**


రాఖీలు కట్టిన సోదరిమణులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్(పేట్‌బషీరాబాద్)

**కుత్బుల్లాపూర్ జోన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోదరిమణులు సోదరులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులకు ఆయా ప్రాంతాల మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షురాలు, మహిళలు వారి కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు.

## అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నేతల క్షీరాభిషేకం

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీఎస్టీ డిక్లరేషన్ చరిత్రలో నిలిచిపోతుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీఎస్టీ డిక్లరేషన్ చేసిన సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేతలు మేకల శివారెడి , పసుల ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, ఎస్సీసెల్ ఛైర్మన్ లింగంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీఎస్టీలకు తగు న్యాయం జరుగుతుందని, ఎస్సీఎస్టీ డిక్లరేషన్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తవిడబోయిన గిరిబాబు, బోరంపేట కృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, ఈగ అంజయ్య, బాకారం లక్ష్మణ్, అమరేశ్వరి, దేవిరెడ్డి, రేణుక, సోము బాలమణి, అనిత, సల్ల ప్రభాకర్‌రెడ్డి, రఘునాద్‌రెడ్డి, గొరిగె నగేష్, చంద్రశేఖర్‌రెడ్డి, మంద మురళీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.85లక్షలతో వార్డు కార్యాలయం : ఎమ్మెల్యే బేతి


వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ఉప్పల్ పెద్ద మసీదు వద్ద రూ.85లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వార్డు కార్యాలయాన్ని గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వార్డు కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వార్డు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్పొరేటర్ వార్డు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, ఎఇ సాయికిరణ్, బిఆర్ఎస్‌నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, మస్క సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాకారం లక్ష్మణ్, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు, ఈగ అంజయ్య, ఈగ సంతోష్, లింగంపల్లి రామకృష్ణ, సోము జంగయ్య, తుమ్మల దేవిరెడ్డి, గొరిగె నగేష్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్‌లోనున్న నియోజకవర్గ బిజెపి కేంద్ర కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, యువతులు, బాలికలు నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌కు రాఖీలు కట్టారు. అదే విధంగా మహిళా మోర్చా నాయకురాళ్లు, పార్టీ మహిళా నాయకురాళ్లు కూడా కార్యాలయానికి వచ్చి అందెలకు రాఖీలు కట్టి అందెలను ఆశీర్వదించారు.


అందెల శ్రీరాములు యాదవ్‌కు రాఖీ కడుతున్న బాలికలు

## ప్రజానటి జమున : వంశీ రామరాజు


సుజారమణను సత్కరించిన దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వంశీ సంస్థతో తొలి నుంచి అనుబంధం ఉన్న ప్రజానటి జమునతో సుజారమణకు సన్నిహితురాలని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. ఎంతో ఖ్యాతి నటిగా, పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందినా పీవీ నరసింహారావు వంశీ ప్రధానులు బాగా తెలిసినా పద్మా అవార్డుల కన్నా ప్రజానటే నాకు గొప్ప బిరుదు జమున అనే వారని వివరించారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సుజారమణ కల్చరల్ అకాడమి నిర్వహణలో విఖ్యాత నటి జమున 87వ జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా వంశీ రామరాజు పాల్గొని మాట్లాడుతూ జమున ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కల నటి అని, సుజారమణతో సన్నిహితంగా ఆమె ప్రయాణాలు చేసేవారని తెలిపి, సుజాతను రామరాజు సత్కరించారు. సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, శైలజ సుంకరపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమున సినీ పాటలను సుజారమణ, భైరి శ్రీనివాస్, యశస్వీ, ఇందునయన తదితరులు మధురంగా ఆలపించారు. రమణారావు వ్యాఖ్యానం సందర్భోచితంగా నిర్వహించారు.

## గణేష్ నవరాత్రోత్సవాల నిర్వహణకు చర్యలు : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం గణేష్ నవరాత్రోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో సెప్టెంబరు 18 నుంచి నిర్వహించ తలపెట్టిన నవరాత్రోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్, ఆలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మా రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తామని, నియోజకవర్గంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని, మండపాల నిర్వాహకులు ఎటువంటి ఆందోళన చెందాల్సి అవసరం లేదన్నారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు సి.వెంకటగోవిందరావు, మోహన్‌రావు, డాక్టర్ ఎన్.వెంకటరమణ, ఎస్‌వి.రమణమూర్తి, హరిత, రాజా శ్రీనివాస, దశరత్, హనుమంతరావు, కె.రాజు, జానకీ సురేఖ, అరుణశ్రీ, స్వరూప, మాజీ కార్పొరేటర్ మాచర్ల పద్మజ, బిఆర్ఎస్ నేతలు గుండు జగదీశ్‌బాబు, గడ్డమీది శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, రవిశంకర్‌గుప్త, ఎం.వి.జనార్దన్, రాజ్‌కుమారన, ముచ్చకుర్తి పద్మ, తుడుం రాజేందర్, తుడుం లక్ష్మి, సుధాకర్, బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, ఆకుల సురేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపకర్మ, యజ్ఞోపవీత కార్యక్రమాలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ శివసాయినగర్ కాలనీలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి సందర్భంగా గాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన వటువులకు ఉపకర్మ కార్యక్రమం, యజ్ఞోపవీత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా వేదపండితులు బ్రహ్మశ్రీ దేవరకొండ లక్ష్మీ నర్సింహ స్వామి శాస్త్రి వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట కృష్ణారావు, వెంకట రమణ, ప్రధాన అర్చకుడు లక్ష్మీ గణపతిరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా రాఖీ పౌర్ణమి వేడుకలు


సామ నర్సింహారెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** సోదర, సోదరీమణుల మధ్య అనురాగానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పండుగను ప్రజలు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. సాగర్‌రోడ్డు వెంకటరమణ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర మేయర్స్, మున్సిపల్ ఛైర్మన్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, బడంగ్‌పేట్ మాజీ ఛైర్మన్ సామ నర్సింహారెడ్డి నివాసంలో ఆయనకు మహిళలు రాఖీలు కట్టారు.

## కల్తీ ఐస్‌క్రీం తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్



కల్తీ పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గడువు ముగిసన పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేస్తున్న ఒక కంపెనీపై రాచకొండ ఎస్ఓటి పోలీసులు దాడి చేసి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..ఉప్పల్ చిలుకానగర్ మల్లికార్జుననగర్ ప్రాంతంలో నివసించే సుశీల్ లాల్(24) గడువు ముగిసిన ఐస్‌క్రీంలు తయారుచేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదే ఇంటిలో కల్తీ పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని తెలిపారు. దీంతో కంపెనీపై దాడిచేసి గడువు ముగిసిన ఐస్‌క్రీం పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వివిధ రకాల ఐస్‌క్రీంలతోపాటు నిందితుడిని అదుపులోకితీసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మహాకాళీ ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీహోమం

**బేగంపేట ఆగస్టు 31, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో గురువారం చండీ హోమం నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారికి హోమం నిర్వహించారు. హోమంలో 200మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. హోమంలో ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థానంలో షెడ్డు నిర్మాణానికి పూజలు

**కూకట్‌పల్లి, ఆగస్ట 31, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్, పిఆర్‌నగర్ అభయ ఆంజనేయ దేవస్థానంలో నిర్వహించిన షెడ్డు నిర్మాణంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, శోభరంజన్, రమేష్‌నాయర్, వాసు, రాజేందర్, ఇందర్‌సింగ్, రవికుమార్, మహాదేవరావు, రతన్‌సింగ్, సంపత్, అభయ ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ : ఆదిత్యరెడ్డి

**సికింద్రాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని సనత్‌నగర్ నియోజకవర్గం భోలక్‌పూర్, బర్ధన్‌దొడ్డి, కుమ్మరిబస్తీలకు చెందిన మహిళలు ఎంసీఆర్‌ఎఫ్ ఫౌండేషన్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యుడు మర్రి ఆదిత్యారెడ్డికి పెద్దఎత్తున్న రాఖీలు కట్టారు. ఆదిత్యరెడ్డి మహిళలకు బహుమతులు అందజేసి స్వీట్లు తినిపించారు. ఎల్లవెళల మహిళలకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. బర్ధన్‌దొడ్డిలో అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యాక్రమంలో టీపీసీసీ ఎక్రటరి ఎన్.విఠల్, శివకుమార్‌లాల్, జగదీష్, సాయిగౌడ్, కృష్ణయాదవ్, శైలేష్, శ్యామ్, విలాస్‌రావు, నరేష్, శంకర్, కాంతరావు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఆర్‌కు రాఖి కట్టిన కార్పొరేటర్ శాంతిసాయిజన్‌శేఖర్


లక్ష్మారెడ్డికి రాఖీ కడుతున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

**నాచారం, ఆగస్టు 31 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ ఉప్పల్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి రాఖి కట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ప్రీతి రెడ్డి, బాలమణి, కామేశ్వరీ, ఆదిలక్ష్మి, అజ్మీరి షహీన్ బేగం, భాగ్య, సుజాత, సరస్వతి, వాణి, సాహితి తధితరులు పాల్గొన్నారు.

## మన్నె క్రిశాంక్‌కు రాఖీలు కట్టిన మహిళలు


క్రిశాంక్‌కు రాఖీలు కట్టడం కోసం వచ్చిన మహిళలు

**కంటోన్మెంట్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** రాఖీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె క్రిశాంక్ నివాసం వద్దకు పెద్దఎత్తున మహిళలు వచ్చి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా క్రిశాంక్ వారికి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో రాఖీ వేడుకలు

**కంటోన్మెంట్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో న్విహించిన రాఖీ వేడుకల్లో బీజేపీ నాయకురాలు డాక్టర్ సుస్మితశంకర్‌రావు పాల్గొన్నారు. కంటోన్మెంట్ మహిళా సిబ్బందికి రాఖీలు కట్టి వారిని అభినందించారు. మహిళలకు అందుబాటులో ఉండడమే కాకుండా వారికి అండగా ఉంటానని తెలిపారు.

## కార్పొరేటర్‌కు రాఖీలు కట్టిన పారుశుధ్య కార్మికులు


కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న పారుశుధ్య కార్మికులు

**నాచారం, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డికి డివిజన్‌లో పనిచేసే పలువురు పారుశుధ్య కార్మికులు, స్థానిక బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టి దీవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి స్వీట్లు అందజేసి రక్షా బందన్ శుభాకాంక్షలు తెలిపి సోధర భవానికి ప్రతీక రక్షాభందన్ అన్నారు.

## మెట్రాలజీ లైసెన్స్ హోల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా రబ్బానీ

**హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

మెట్రాలజీ లైసెన్స్ హోల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడఉ ఎండి.రబ్బానీ ఎన్నికయ్యారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎంఎండిఎఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. రబ్బాని, కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా నరేష్, ఉపాధ్యక్షుడిగా గిరిధర్ రావు వివరాలు వెల్లడించారు. రాయ్‌పూర్‌లో జరిగిన ఆల్ ఇండియా లీగల్ మెట్రాలజీ లైసెన్స్ హోల్డర్స్ అసోసియేషన్ సమావేశం విజయవంతంగా ముగిసిందని, దేశంలోని 19 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని, ఇదే సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు. జాతీయ అధ్యక్షుడిగా కమల్‌కుమార్ (చత్తీజ్‌గడ్), ఉపాధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.రబ్బాని, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌శర్మ(ఉత్తర్‌ప్రదేశ్), కోశాధికారి హేమంత్‌కుమార్ (మహారాష్ట్ర)లను ఎన్నుకోవడం జరిగిందని, ఫెడరేషన్‌లో 40వేల మంది సభ్యులున్నారన్నారు.

## అనుమానాస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 31, ప్రభాతవార్త :** అనుమానాస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కెపిహెచ్‌బి కాలనీ సమీపంలోని సర్దార్ పటేల్ నగర్ కమిటీ హాల్ వద్ద గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నాడని స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికివెళ్లి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. దాదాపు 35 నుండి 40 సంవత్సరాల వయసుగల గుర్తు తెలియని మృతుని ఒంటిపై ఆరంజ్ రంగు కలర్ టీషర్టు, తెల్లని ఫ్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలియజేశారు. ఈ మేరకు కేసును కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బండారు దత్తాత్రేయకు రాఖీ కడుతున్న మహాలక్ష్మీ రామన్‌గౌడ్

## మెల్కోటి పార్కులో రాఖీ పౌర్ణమి

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మెల్కోటి పార్కులో సామూహికంగా రాఖీ పౌర్ణమి పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. హిమాయత్‌నగర్ డివిజన్ నుంచి మహాలక్ష్మీ నేతృత్వంలో అనేక మంది మహిళలు రాంనగర్‌లోని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపి, హారతులు పట్టి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న చెల్లిళ్ళ అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకని చెప్పారు. మహిళలకు మీరు రక్ష, మీకు తాము రక్ష అని అందరం ప్రజలకు రక్షణగా ఉండాలని చెప్పారు. బండారు దత్తాత్రేయకు రాఖీ కట్టినవారిలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శారద, బిందియా, పద్మజ, అనూష, సుజాత తదితరులు ఉన్నారు.

## సంతోషిమాతకు మాజీ కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు



అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుతున్న సర్వే సత్యనారాయణ

**కంటోన్మెంట్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** సంతోషిమాత జన్మదిన సందర్భంగా కంటోన్మెంట్ నాలుగో వార్డు పరిధిలోని పికెట్‌లోని సంతోషి మాత ఆలయాన్ని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యాక్రమంలో బద్దం బలవంత్‌రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళిసాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ గంగా జమున నాగరికతలో రక్షాబంధన్ భాగమే

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



సుధాకర్‌కు రాఖీ కడుతున్న మహిళలు

**సైఫాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రక్షాబంధన్ పండుగ మత సామరస్యం, బహుత్వ, సమ్మిళిత సమాజం సందేశాన్ని పంపుతుందని, ఇది నిర్దిష్ట మతంతో ముడిపడి ఉండదని మన దేశ గంగా జమున నాగరికతలో 'రక్షా బంధన్' భాగమేనని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రావణ పూర్ణిమ రాఖీ పండువ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సహనం, ప్రేమ, సామాజిక సంబంధాలు, మత సామరస్యం, సోదరభావాన్ని సంజీవంగా ఉంచాలనే ఆకాంక్షతో హిందూ, ముస్లిం, క్రిష్టియన్, సిక్కు సోదరి మణులు సుధాకర్‌తోపాటు ఇతర ఆప్ నేతలకు రాఖీలు కట్టి, హారతులు పట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు బుర్ర రాముగౌడ్ సాయిలు, ప్రవీణ్‌యాదవ్, రాకేష్‌సింగ్, ఆఫసా, అర్షియాఖాన్, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

## కాలేరుకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు



కాలేరు వెంకటేష్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాఖీపౌర్ణిమి పండుగను పురస్కరించుకుని గురువారం గోల్నాక క్యాంప్ కార్యాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను పలువురు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నల్లకుంట డివిజన్ మైనార్టి నాయకురాలు ఇర్ఫాన్ సుల్తానా కాలేరు వెంకటేష్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు స్వప్న, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

**ధర్నాచౌక్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ పండుగలు ఘనంగా నిర్వహించారు. రోడ్డుపై దిక్కులేని అనాధలు, అభాగ్యులకు స్కైఫౌండేషన్ నాయకులు, సభ్యులు రాఖీలు కట్టి, ఆహారం అందించారు. ఈసందర్భంగా స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్ మాట్లాడుతూ నిలువ నీడ లేని, ఏ ఆధారం లేని అభాగ్యులకు స్కైఫౌండేషన్ అండగా నిలుస్తోందని, ఇటువంటి అభాగ్యులపై ప్రభుత్వం కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కైఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు శిరీష, అఖిల్, ఇర్ఫాన్, హరీష్, మల్లేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**ధర్నాచౌక్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. గురువారం భోలక్‌పూర్ డివిజన్‌లోని అంజుమన్ ఫంక్షన్ హాల్ నందు ముషీరాబాద్ మండల పరిధిలోని అర్హులైన లబ్ధి దారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 75 షాదీ ముబారక్, 11 కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ కార్పోరేటర్ గౌసుద్దీన్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, హిమాయత్ నగర్ ఎమ్మార్వో సంధ్యారాణి, ఆర్.ఐ మధు, వంశీ, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్‌షోలో పాల్గొన్న మోడల్స్

# గిరిజన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**

**సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ 12 అంశాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, గిరిజన సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. గురువారం బాపునగర్ సీనియర్ సిటీజన్ సంఘం ప్రెసిడెంట్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్ల నుండి రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎస్టీ రిజర్వేషన్ జనాభాకు అనుగుణంగా పెంచకపోవడంతో గిరిజన సమాజం కొన్ని వేల మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్ సీట్లతో పాటు అనేక అవకాశాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ అమలు చేయడం ప్రభుత్వంకు ఇష్టం లేదని విమర్శించారు. అన్ని సంవత్సరాలు రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో అనేక ఉద్యోగాల భర్తీలో అవకాశాలు కోల్పోయిన వారికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గిరిజన తెగల మధ్య గొడవకు బిఆర్ఎస్, బిజెపి నాయకులు నైతిక బాధ్యత వహించాలన్నారు.

**ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ 12 అంశాలను**

**కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది..**

తెలంగాణ ప్రజానీకానికి సంపదలో భాగస్వామ్యం చేయడానికి, దళితగిరిజనులు ఆత్మగౌరవంతో బతకడానికి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించడం కోసం చేవెళ్లలో నిర్వహించినసభ చారిత్రాత్మకం కానుంది. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లోని అన్ని అంశాల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. సంపద సృష్టించే భూమి, ఆత్మగౌరవంతో బతికేందుకు కావలసిన విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో దళిత గిరిజనులను హక్కుదారులుగా చేస్తామని కోట నీలిమ తెలిపారు. స్థానికులు, సీనియర్ సిటీజన్ పెద్దలు అక్కడి సమస్యలు తన దృష్టికి తీసుకురాగా, బాపునగర్ బస్తీ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అనంతరం రోడ్డు పక్కనే ఆమ్లెట్ విక్రయించే వ్యక్తి దగ్గర వారి సమస్యలను తెలుసుకుని ఆమ్లెట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ సిటీజన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పిక్కీబాయి, హరిచందర్, నిర్మల, పాండు, నారాయణగౌడ్, అజ్జూ, మోతీబాయ్, రుక్మిణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల ప్రముఖుడు శ్రీనివాస్‌కు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం

**రవీంద్రభారతి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గత 35 సంవత్సరాలుగా భారతీయ నాటకరంగంలో నాటక పరిషత్‌లు, బహుభాషా నాటకోత్సవాలతో కలిపి 68 నాటకోత్సవాల నిర్వాహకుడుగా 460కిపైగా ప్రదర్శనలతో విశేష సేవలందిస్తూ సౌటక ప్రస్తానంలో జాతీయస్థాయి గుర్తింపును తెచ్చుకున్న అభినయ శ్రీనివాస్‌కు తెలుగు నాటకరంగంలో విశిష్ట సేవలందించిన వారికి ఇచ్చే ప్రతిష్టాత్మక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాన్ని విశ్వవిద్యాలయం ప్రకటించింది. 1969లో నటుడిగా మొదలైన నాటకరంగ ప్రయాణంలో అనేక నాటికల్లో నటించడం, దర్శకత్వం వహించడంతోపాటు తెలుగు నాటకానికి దిక్సూచిలాంటి అభినయ మాసపత్రికను 2004లో ప్రారంభించి, ప్రచురితమైన నాటక సమీక్షలు తెలుగు నాటకరంగానికి మార్గనిర్దేశాన్ని కలిగించారు. బహుభాషా నాటకోత్సవాల ద్వారా అనేక తెలుగు నాటకాలు రూపొందించడం, ఈ ఉత్సవాల నిర్వహణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖలతోపాటు దేశంలోనున్న 21 ప్రభుత్వ సాంకేతిక సంస్థలతో కలిసి పనిచేయడం అతని నిర్వహణ స్థాయికి నిదర్శనం. అంతేకాక భారత ప్రభుత్వ సంస్థ సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, తంజావూరు వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నిర్వహించిన 19 జాతీయ జానపద ఉత్సవాల నిర్వహణ బాధ్యతను అభినయ శ్రీనివాస్ విశేషం.

## మంచినీటి బోర్‌వెల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని స్థానిక ఫ్లైఓవర్ కింద వాజు ఘుసుల్ ఖన ముస్లిం స్మశాన వాటికలో మంచినీటి బోర్‌వెల్ పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ నేతలు జహంగీర్, ఖదీర్, మనోహర్‌సింగ్, జహంగీర్ బాయ్, ఖలీల్, ఇస్మాయిల్, స్మశాన వాటిక అధ్యక్షుడు కమల్ సాబ్, సయ్యద్ ఆవేద్ రహీంఖాన్, మహ్మద్, సయ్యద్‌యూనిస్, అబిద్‌బాయ్, టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోదర భావానికి రక్షాబంధన్ ప్రతీకా : లాస్య నందిత

**కంటోన్మెంట్,ఆగస్టు 31 ప్రభాతవార్త:** సోదర భావానికి ప్రతీకగా రక్షా బంధన్ నిలుస్తుందని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్ 4వ వార్డు పికెట్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రక్షా బంధన్ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పికెట్ లక్ష్మినగర్‌లో ప్రసిద్ధిగాంచిన సంతోష్ మాతా దేవాలయం, రెజిమెంటల్ బజార్‌లోని ధర్జీ గుడిలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, జి.హెచ్.ఎంసి. మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహా ముదిరాజ్, సంతోష్ మాత దేవాలయం నిర్వాహకులు ఎస్.వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు సదానంద్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, పనస సంతోష్, అరుణ్ యాదవ్, మురళీ యాదవ్, గౌరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్‌లో..**

**కంటోన్మెంట్,ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన వందలాది మంది మహిళలు తరలివచ్చి మర్రి రాజశేఖర్ రెడ్డికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అందరి జీవితాల్లో వెలుగులు విరబిల్లేలా నిత్యం సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మధు శేఖర్‌కు మంత్రుల శుభాకాంక్షలు

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్‌పర్సన్‌గా డా.మధు శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరై డా.మధుశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ వైద్య రంగంలో విశేష అనుభవం కలిగిన చైర్మన్ డా.మధుశేఖర్ గారిని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్‌పర్సన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు అత్యంత అప్తుడైనా డా.మధు శేఖర్‌కి ప్రతిష్టాత్మక పదవి రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చైర్మన్‌గా ఇన్స్టిట్యూట్‌ని కార్పోరేషన్‌గా మార్చి తొలి చైర్మన్‌గా డాక్టర్ మధుశేఖర్‌ని సీఎం కేసీఆర్ నియమించడం జరిగిందన్నారు. వారు చేపట్టిన పదవికి తనదైన శైలి పనితీరుతో సరికొత్త వన్నె తేవాలని సూచించారు. సీఎం కేసీఆర్ గారికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. చైర్‌పర్సన్‌తో సహా మొత్తం 13మందితో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సంస్థ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈబోర్డ్‌లో హెల్త్ సెక్రటరీ వైస్ చైర్మన్‌గా డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, నిమ్స్ డైరెక్టర్ ఫైనాన్స్ సెక్రటరీ మరియు తదితరులు సభ్యులుగా ఉంటారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కోసం శిక్షణ ఇచ్చే ఉన్నత స్థాయి సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ప్రత్యేక ప్రజారోగ్యం, వైద్య రంగంలో వివిధ అధ్యయనాలను చేపట్టేందుకు పరిశోధనా సంస్థగా పనిచేయనుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. సీఎం కేసీఆర్ గొప్ప అవకాశం కల్పించారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేటర్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, మహిళా సాధికారత ఫైనాన్స్ కార్పోరేటర్ చైర్ పర్సన్ ఆకుల లలిత, మార్క్ ఫెడ్ చైర్మన్ మారగంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా జడ్పీచైర్మన్ విఠల్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎంబి రాజేశ్వర్, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గురు విశ్వస్ఫూర్తి బోధనలు విశ్వవ్యాప్తం చేయాలి

**చిక్కడపల్లి,ఆగస్టు 31 ప్రభాతవార్త:** గురు విశ్వస్ఫూర్తి బోధనలు, ఆచారాలు, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందని తెలుగు విశ్వవిద్యాలయం దృశ్యశ్రవ్య విభాగం సంచాలకులు ఐనంపూడి శ్రీలక్ష్మి అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆధ్యాత్మిక, వైజ్ఞానిక , మానవతా ధార్మిక సంస్థ స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో 'శ్రావణ పూర్ణిమ వేడుకలు' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ వి.విష్ణుదేవ్, స్ఫూర్తికుటుంబం ట్రస్టీలు రాజేష్, డాక్టర్ నాగేశ్వరి, శివ, వెంకట్, చిలుకూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఐనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ సర్వమానవ, సమానత్వ సౌభ్రాతృత్వాలే ధ్యేయంగా ఆధ్యాత్మిక కుసుమాలను అందించిన అభినవ ఆధ్యాత్మిక ధన్వంతరి గురు విశ్వస్ఫూర్తి అని అన్నారు. విశ్వస్ఫూర్తి ఆధ్యాత్మిక శక్తి ఎంతో గొప్పదని, ఆధునిక ఆధ్యాత్మికవేత్త చిన్నతనంలోనే ధ్యానాన్ని ఆచరిస్తూ, అకుంటిత దీక్షా తపస్సు కొనసాగించి, విశ్వమూలాన్ని చేరి, నేడు విశ్వజ్ఞానాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మనిషి సనాతన ధర్మంలోని పాటించే విలువలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. మానసిక శక్తి, నైతికయుక్తితో భౌతిక ఆధ్యాత్మిక సమ్మయంతో మానవ శక్తి సమీకరణ జరగాలనేదే గురు విశ్వస్ఫూర్తి ఆకాంక్ష అని అన్నారు. దూరదర్శన్ కేంద్రం విశ్రాంత అధికారి, సాహితీవేత్త ఎస్వీ.హనుమంతరావు ధ్యానం మనిషి ఆ పరమాత్మవైపు దృష్టిని మళ్లించే విధంగా చేస్తుందన్నారు. ధ్యానం మనిషి ఇంకా ధృడత్వాన్ని పెంచుకోవడంతో పాటు పటిష్టంగా తయారౌతారనే గురువు విశ్వస్ఫూర్తి నమ్మారన్నారు. చిన్ననాటినుండే పిల్లల్లో ఆధ్యాత్మిక భావాలను నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ వి.విష్ణుదేవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక శక్తి జీవితాన్ని ఎంత శక్తివంతంగా మార్చుకోవ చ్చన్నారు. విశ్వగురు విశ్వస్ఫూర్తి చేసిన రచనలను అందరికి తెలియజేయాల్సి అవసరం ఉందని, ఈ పుస్తకాలన్నీ అందరినీ ఆలోచింపచేసే 40పైకిచిలుకు గ్రంథాలున్నాయని, ఇవి నేటి తరానికి ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తా యన్నారు.

## శ్రావణపౌర్ణమి సందర్భంగా చండీహోమం

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణపౌర్ణమి సందర్భంగా గురువారం చండీహోమం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ గుండేపూడి మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్యఅర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ, వెంకటాద్రి, ఆచారి, ధర్మకర్తలు బాసాని పద్మ, డాక్టర్ టి.రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

## లక్ష్మిగణపతి దేవాలయంలో గణపతి హోమం

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో సిఎం కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ గణపతి హోమం నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్, పార్టీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ఆలయం అర్చకులు కాశీనాథ్‌శర్మ, జగన్మోహనాచార్యులు, రామాచార్యులు, బుచ్చమాచార్యులు, రాజన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ముఠాగోపాల్ ఎమ్మెల్యేగా కావాలని కూడా పూజలు నిర్వహించారు.

## ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో రాఖీ వేడుకలు

**ధర్నాచౌక్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో గురువారం రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెయిన్‌బో హోం విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ముషీరాబాద్ పరిధిలోని పలువురు సామాజిక కార్యకర్తలు ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్‌కు, ఇతర సిబ్బందికి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది అందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియచేశారు.

**గన్‌ఫౌండ్రిలో..**

**గన్‌ఫౌండ్రి,ఆగస్టు31ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా మహిళా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో రాఖీ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళాలు బి.జానకి, బి.సుజాత, జి.గీతాసింగ్‌లు తెలంగాణ నాన్‌గ జిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హు స్సేనీ, కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యానిర్వాహక అధ్యక్షులు కె. ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్, ఎపిఆర్‌ఓ మహ్మద్ అబ్దు ల్‌వహీద్, ముస్తాఫాషరీఫ్‌లకు రాఖీలు కట్టి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నందకిషోర్‌వ్యాస్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**అఫ్జల్‌గంజ్,ఆగస్టు31ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌బిలాల్ అన్నారు. బిసి బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శంకర్, జై.శంకర్, పప్పు, అనితలు నందకిషోర్ వ్యాస్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించడం దైవ సేవతో సమానం

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

సమాజంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించటం దైవ సేవతో సమానమని జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్ఫూర్తితో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన తోకల ఆరోగ్య రథంకు మైలార్‌దేవ్‌పల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సీనియర్ బిజెపి నాయకులు తోకల శ్రీ శైలేందర్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కు వైద్య సేవలు అందిచాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన తోకల ఆరోగ్య రథం త్వరలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు తోకల ఆరోగ్య రథం అందుబాటులోకీ వస్తుందని తెలిపారు. పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హరికథ పితామహుడు శ్రీమదజ్జాడ నారాయణదాసు

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

ఆదిభట్ల శ్రీకళాపీఠం ఆధ్వర్యంలో హరికథ పితామహుడు శ్రీమదజ్జాడ నారాయణదాసు 159వ జయంతి కార్యక్రమం సందర్భంగా నగరంలోని టోపాజ్ భవన ఆవరణలోని వైస్రో ప్రొఫెషన్ అసోసియేషన్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగే 'హరికథ త్రిరాత్ర మహోత్సవాలు' గురువారం నిర్వాహకురాలు కల్యాణి ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి.

ఈ ఉత్సవాలను ముఖ్యఅతిథులు గా హాజరైన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మల్యాద్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించిప్రసంగించారు. కార్యక్రమంలో 'మా' అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సినీనటులు రఘుబాబు, విశ్వహిందుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, కార్యదర్శి పండరినాథ్, ప్రచార ప్రముఖ పగడాల బాలస్వామి, హిందూ సేవాసమితి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పడాల ధీరజ్ చంద్ర, పడాల విజయలక్ష్మి బృందం ఆధ్వర్యంలో సంకీర్తనా గానం నిర్వహించగా, ఆదిబట్ల నారాయణ విరచిత యదార్ధ రామాయణ మండలి విశామిత్ర యాగరక్షణ(బాలకాండ) హరి కథా గానం అందరిని అలరించింది. కాగా శుక్రవారం అభిషేక్, షణ్ముఖ్, రమేశ్ బృందం ఆధ్వర్యంలో సంకీర్తనాగానం, ఆధ్యాత్మిక వేత్త రాధామనోహర్ స్వామి, స్వామి కమలేష్ మహారాజ ఆత్మీయ ధర్మ సమ్మేళనం, రుక్మిణి కల్యాణం, హరికథాగానం ఉం టుందని కల్యాణి వివరించారు. 2న సర్వవిపంచి శ్రీమాన్ పడాల తారకరామారావు బృందంచే సంకీర్తనాగానం, పద్మశ్రీ కోట సచ్చిదానందశాస్త్రికి 'హరికథా సుధార్ణవ' బిరుదు ప్రదానం చేయడంతో పాటు ధర్మవీరులకు సన్మాన కార్యక్రమం ఉంటుం దని, అదేరోజు రాత్రి కావూరి శారదా భాగవతా రిణిచే 'భక్త ప్రహ్లాద హరి కథాగానం' ఉంటుందని, అనంతరం ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ రక్షాబంధన్ కానుకగా వంట గ్యాస్ సిలిండర్ తగ్గింపు :గజ్జల యోగానంద్

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

ప్రధాని మోదీ వంటగ్యాస్ ధరలను తగ్గించడం వల్ల 33కోట్ల పేద, మధ్య తరగతి కుంటుంబాలకు ఊరట లభించిందని దేశ వ్యాప్తంగా 10కోట్ల మంది ఉజ్వల లబ్ధిదారులకు 400 అదనపు ప్రయోజనం చేకూరిందని బిజెపి ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపైన పాదయాత్రలో భాగంగా స్థానిక శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో గజ్జల యోగానంద్ గురువారం పర్యటించారు. వంట గ్యాస్ సిలిండర్‌పై 200 రూపాయలు, ఉజ్వల లబ్ధిదారులకు 400 కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా మోదీ చిత్ర పటానికి స్థానిక మహిళలతో కలిసి పాలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ సందర్భంగా ప్రధాని మోదీ మహిళలకు కానుకను ఇచ్చారని అన్నారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, కానీ రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధి అంశంలో విఫలమైందని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడు నరే ంద్రమోదీ పాలన కోరుకుంటున్నారని, ప్రజలు తెలంగాణలో కూడా బిజెపిప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చెరమగీతం పాడి బిజెపికి భారీ విజయం చేకురుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, విద్యాకల్పన, ఏకాంత్‌గౌడ్, శ్రీహరియాదవ్, మనోజ్, అశోక్, గణేష్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేట్ కాంగ్రెస్ టికెట్ తనకు కేటాయించాలి : అశ్వక్ ఖాన్



మాట్లాడుతున్న అశ్వక్

**మలక్‌పేట ఆగస్టు 31 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు కెటాయించాలని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, దివంగత మాజీ రాజ్యసభసభ్యులు కె.ఎం ఖాన్ కుమారుడు అశ్వక్ ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అదిష్టానానికి ధరఖాస్తూ చేసుకోవడం జరిగిందన్నారు. మలక్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేసఉన్నానని మలక్‌పేట నియోజకవర్గంలో సీనియర్ నాయకులమని పేర్కొన్నారు. మలక్‌పేట్‌లో ఎంఐఎంకు ప్రత్నాహ్నాయం కాంగ్రెస్ పార్టీయే అన్నారు. గతంలో మలక్‌పేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను జరిగాయని వివరించారు. మలక్‌పేటలో మార్పును ప్రజలో కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసకెళ్లి పరిష్కరించానని పేర్కొన్నారు. తమ ట్రస్టు ద్వార పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ నియోజక వర్గ మైనార్టీ విభాగం చైర్మన్ ఎస్ఏజె ఖాద్రి తధితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

**టిడిపి మలక్‌పేట ఇన్‌చార్జి విజయ్ రాటి**



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీడీపీ నాయకులు విజయ్ రాటి

**మలక్‌పేట ఆగస్టు 31 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మైన మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని మలక్‌పేట నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి విజయ్ రాటి ఆరోపించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి మలక్‌పేట్ నియోజక వర్గం ఇంచార్జి విజయ్‌రాటి, నాయకులు ప్రశాంత్‌యాదవ్, జోగేంద్ర సింగ్‌ల ఆధ్వర్యంలో నగర అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనార్టీలు, గిరిజనులు,దళిత వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## ప్రఖ్యాత నాట్యగురువులకు ఘనసత్కారం

**నాంపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి 8రోజులపాటు బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహిస్తున్న 48వ అకిలభారత సంగీత నృత్యపోటీల ప్రదర్శనల్లో గురువారం 6వ రోజు నృత్యపోటీల్లో భరతనాట్య సీనియర్ విభాగం నుండి 10మంది; జూనియర్ విభాగం నుండి 10మంది; సబ్ జూనియర్ విభాగం నుండి 10మంది కళాకారులు శాస్త్రీయ భరతనాట్య ప్రదర్శనలను కావించి తమలోని ప్రతిభను చాటుకొంటూ తమకుతామే సాటని నిరూపించి ఆహుతులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రఖ్యాత భరతనాట్యనర్తకి, గురువు యువిఎన్. ఆనంద విశిష్ట అతిథులు నిష్ఠల సుధామాల, వేమరాజు విజయకుమార్, మధుమతి, ఆర్.చంద్రశేఖర్, డా. ఇందిరాహేమ తదితరులతో కలిసి ప్రఖ్యాత నాట్యగురువులు గీతాగణేశన్, రాజేంద్రన్యాతిలను సమితి పక్షాన ఘనంగా సత్కరించి నవ్యనాటక సమితి ఉద్దేశాలను, లక్ష్మాలు, 65ఏళ్ల సాంస్కృతిక సేవ గురించి సవివరపరిచి, గత పోటీల్లో పాల్గొన్న యువ కళాకారులెందరో నేడు లబ్ధప్రతిష్టులైన నృత్యసంగీత గురువులుగా సాంస్కృతిక రంగంలో సుస్థిరస్థానం ఏర్పరచుకోవడం ఈ పోటీల ఉన్నత ప్రమాణాలకు తార్కాణంగా నిలుస్తాయని, ఈ వేదిక యువ, ఔత్సాహిక కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి చక్కని అవకాశమని విశదీకరించారు. జాతీయస్థాయిలో నవ్యనాటక సమితి నిర్వహిస్తున్న ఈ 48వ అకిలభారత సంగీత నృత్యపోటీల ప్రదర్శనలు రేపటితో ముగియనున్నాయి.

## వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**గోషామహల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాబోయే వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త కోరారు. ఈమేరకు గురువారం జోనల్ కమిషనర్ వెంకటేష్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో విద్యుత్ దీపాలు, పుట్‌పాత్‌లు, రహదారులు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు జోనల్ కమిషనర్ వెంకటేష్ వినాయక ఉత్సవాలల్లో భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రతినిధులు రంజనీశ్రీరామోజ్, సూర్యశుక్లా, వినిత్‌యాదవ్, అభినవ్‌తివారి, నరేష్, శంకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IST SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
S.O.P 79 of 2023

BETWEEN:
1. Aloke Gupta, son of Mohit Chandra Gupta, aged 66 years, occupation Retired Private Service, resident of C5 Crosswinds, Road No.14, Banjara Hills, Hyderabad, Telangana- 500 034.
2. Barun Gupta, son of Mohit Chandra Gupta, aged 65 years, occupation Private Service, resident of 8-2-697/7, Plot No. 17B, Road No.12, Banjara Hills, Hyderabad, Telangana- 500 034.
3. Sanjoy Gupta, son of Mohit Chandra Gupta, aged 63 years, Occupation:- Private Service, resident of G2 Chinar Mansion, 204 Defence Colony, Indiranagar, Bangalore North, Bangalore, Karnataka, 560038.
....PETITIONERS
AND
1. Canara Bank, Kundanbhag Branch, Begumpet, Hyderabad.
2. All concerned
... RESPONDENTS

PUBLICATION NOTICE
The Petitioners herein filed the above Succession O.P bearing S.O.P No. 79 of 2023, in the above court, to declare them as the legal heirs and successors of the deceased (their mother) Smt. Radha Gupta, wife of Mohit Chandra Gupta, who died on 17-03-2022, and consequently direct the Respondent No.1 to transfer the amounts lying in savings A/c No. 1626101000165, Fixed deposit A/c No.1626401667, Fixed deposit A/c No. 16264041425, totalling to Rs 4,37,299/- (Rupees Four Lakhs Thirty Seven Thousand Two Hundred Ninety Nine only) and the items in Locker No. 167 maintained with the Respondent No.1 Bank belonging to the deceased Smt. Radha Gupta.
Please take notice that the above succession O.P, stands posted on 26.09.2023 at 10:30 A.M for your appearance either in person or through an Advocate, failing which the matter will be heard ex- parte.
// By Order //
P. Rajender Reddy
Advocate
Flat # 203-B, Mayfair Gardens, No. 8-2-682/3/A & B, Road # 12, Banjara Hills, Hyderabad - 500 034
Mobile : 98492 27905


మోత్కుపల్లి గ్రామంలో అన్నాకు రాఖీ కడుతున్న చెల్లెలు


తమ్ముడుకి రాఖీ కడుతున్న అక్కా


పూడూరు మండలం కడ్మూరులో అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి


మంబాపూర్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

# మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు


అన్నకు రాఖీ కడుతున్న చెల్లేలు

**కోట్‌పల్లి మండలంలో..**

**కోట్‌పల్లి ఆగస్టు, 31 ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోత్కుపల్లి,రాంపూర్, జిన్నారం, కరీంపూర్, బార్వాద్,నాగసాన్‌పల్లి, ఎన్నారం, ఎన్కెపల్లి తదితర గ్రామాలల్లో గురువారం నాడు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయానే ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ రాఖీ పండుగ అన్న చెల్లెలు అనుబంధానికి గుర్తుగా ప్రత్యేక గుర్తుగా రాఖీ పండుగ అని చెప్పుకుంటారు.అన్న చెల్లెలు,అన్న తమ్ముడుల కు రాఖీలు కట్టారు.అన్నా చెల్లెలకు, అక్కాలకు పేగు బంధం ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ రోజున అన్నా తమ్ముల్లు, అక్కా చెల్లలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగాకవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్..ఇంటి ఆడబిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని దైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు,అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమయాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు..అలా ఏనుగు అంత దైర్యం ఇచ్చే ప్రతి అన్న తమ్ముడుకి అలాగే తల్లిలా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకోని స్వీట్ లు తినిపించుకున్నారు.

**పూడూరు మండలంలో..**

**పూడూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త :** అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం జన్మజన్మల సంబంధం, జాబిలమ్మకిది జన్మదినం అనే భావనతో జరుపుకునే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్)పండుగను గురువారం పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో సోదర.సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఏడాది శ్రావణమాసం శుక్లపక్షం పౌర్ణమినాడు వచ్చే ఈ రక్షాబంధన్ (రాఖీ పండుగ)వయస్సుతో సంబంధం లేకుండా తరతరాలుగా కొనసాగుతున్న సోదరభావానికి నాందిగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కేవలం రక్త సంబంధీకులకే కాకుండా కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు ఎల్లవేళలా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అన్నలకు చెల్లెళ్లు.తమ్ముళ్లకు అక్కలు నుదుట తిలకం దిద్ది,రాఖీలు కట్టీ,స్వీట్లు పంచుకున్నారు. రాఖీలు కట్టేందుకు ఇంటికి వచ్చిన ఆడపడుచులకు తమ సోదరులు పాదాభి వందనాలు చేస్తూ తమకు తోచిన విధంగా నగదుబహుమతితోపాటు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా రాఖీలు,స్వీట్‌హౌస్ షాపుల్లో గిరాకి రద్దీగా ఉండడంతో.రాఖీల ధరలు అమాంతం పెంచేశారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** నీకు నేను రక్షా నాకు నీవు రక్ష అంటు అన్నాదమ్ముల్ల అక్కాచెళ్ళెల్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. గురువారం రాఖీ పండుగను పురస్కరించుకొని పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో రక్షాబంధన్‌ను ఘనంగా జరుపుకున్నారు. సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి వారి మీద ఉన్న ప్రేమను తెలుపుతారు. అక్కాచెల్లెల్లకు అండగా ఉంటు వారిని కాపాడుతామనే భరోసాను అన్నదమ్ములు ఇస్తారు. ఒకే తల్లి కడుపున పుట్టిన అన్నాచెల్లెల్లే కాకుండా వరుసకు అన్నయ్యే అయ్యేవారికి కూడా రాఖీని కడుతారు. పూర్వం ద్రౌపది శ్రీ కృష్ణునికి రాఖీ కట్టినట్లు పురాణాలు చెబుతున్నాయి.అంతేగాకుండా శ్రీ మహలక్ష్మి బలిచక్రవర్తికి రాఖీ కట్టినట్లు చెబుతారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని అక్కా చెల్లెల్లకు అన్నాదమ్ముల్లు వారికి తోచిన కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు పొందుతారు.

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్,ఆగస్టు31,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గురువారం రక్షాబంధన్ వేడుకలు చిన్నారులు,పెద్దలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒక్కరికి ఒక్కరు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెల్పున్నారు. రాఖీలు కట్టి "నాకు నీవ్వు రక్ష-నేనే నీకు రక్ష "అంటూ తమ సోదరులకు మహిళలు రాఖీలు కట్టి అశీర్వదించి శుభాకాంక్షలు చేప్పుకున్నారు.


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

**కొడంగల్ మండలంలో...**

**కొడంగల్,ఆగష్టు 31ప్రభాతవార్త :** నేను నీకు రక్షా..నీవు నాకు రక్షా అంటూ అన్నాచెల్లెలి అనుబంధం జన్మజన్మల సంబంధం అంటూ రాఖీ పండుగను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మహిళా సంఘాల మహిళలు,ఆశా,అంగన్‌వాడీ,బీఆర్‌ఎస్ మహిళా విభాగాలు నాయకులు ఆనందమ్మ,మంజుల, అన్నుభాయి తదితరులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్ అంటే మహిళలకు రాక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మహిళలతో కిటకిటలాడింది.

## ఓటర్లకు ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి

### -తహసీల్దార్ కిషన్


తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన వేదిక

**పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
ఓటర్లకు ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తహసిల్దార్ కిషన్ సూచించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం పెద్దేముల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల అవగాహన వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ ఓటు హక్కు దేశ,రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకమని, ప్రపంచ స్థితి గతులను మార్చె ఆయుధం ఒక్క ఓటు మాత్రమేనని అన్నారు. బాధ్యతయుతమైన పౌరులుగా మన ఓటు హక్కును తెలివిగా ఉపయోగించుకోవాలని అన్నారు. మన సమాజం బాగుండాలంటే ఓటు వేయడం మన కర్తవ్యమని అన్నారు.అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8కు సంబందించిన ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకే ఓటర్ల అవగాహన వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజురెడ్డి, ఇంచార్జ్ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన


మైసమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఆగస్టు31,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని చిన్న గొల్లపల్లి చెరువు కట్టపై పునర్నిర్మిస్తున్న కట్ట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ చెన్నం అశోక్ గురువారం భూమి పూజ చేశారు.పండితుల వేదమంత్రోచ్చారణల మధ్యన తెలంగాణ సంప్రదాయం ప్రకారం భూమిపూజ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామస్థుల సమక్షంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చెన్నం అశోక్ మాట్లాడుతూ...అనేక దశాబ్దాల క్రితం ఇక్కడ దేవాలయం నిర్మించారని ఆలయం అతి చిన్నదిగా ఉండడంతో అన్ని హంగులతో నూతన ఆలయాన్ని పునర్ నిర్మించనున్నట్లు తెలిపారు.చెరువు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకునేందుకు వీలుగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దానున్నట్లు చెన్నం అశోక్ వివరించారు. దేవాలయంతో పాటు చెరువు కట్టను కూడా సుందరీకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గొల్లపల్లి చెరువు ఎప్పుడు నీటితో కలకలాడుతుందని ఈ చెరువు మినీ ట్యాంక్ బాండ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని చెన్నం అశోక్ అన్నారు.అమ్మవారి ఆలయం వద్ద భక్తులు ప్రశాంతంగా పూజ చేసుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తామని అన్నారు.స్థానిక నాయకులు యాదగిరి,కొండ గణేష్ గౌడ్,చిక్కిరి శేఖర్,వెంకటేష్ గౌడ్,సంతోష్ రెడ్డి,చెన్నం సతీష్, సుధాకర్ రెడ్డి,ప్రవీణ్ అంజయ్య,చెన్నం రవి,ఎర్ర సిద్దులు,భాస్కర్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నూలుపూర్ణిమ గాయత్రి వేడుకలు


చెక్కును అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీమార్కేండేయ దేవాలయ ఆవరణలో గురువారం 37వ నూలుపూర్ణిమ గాయత్రి యజ్ఞం, గాయత్రిధారణ, రక్షబంధనము వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి సంధర్బంగా ఆమనగల్లు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూలుపూర్ణిమ వేడుకలను నిర్వహించారు. బుధవారం రాత్రి స్వామివార్ల ఊరేగింపు, అఖండ భజనలు చేశారు. గురువారం ఉదయం ధ్వజారోహణం, జ్యోతిప్రజ్వలన, గాయత్రి యజ్ఞం, దేవతా మూర్తులకు వస్త్రాలంకరణ, గాయత్రి ధారణ, రక్షాబంధన్, పూర్ణాహుతి, అన్నప్రసాదం చేశారు. 37వ నూలు పూర్ణిమ గాయత్రి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, అవ్వారి శివలింగం, అప్పంశ్రీను, గాజుల శ్రీను, కోట అశోక్, మామిడిశెట్టి రవి, బావండ్ల శంకర్, చెరుకు రవి, చెరుకు యాదగిరి, గాజుల సత్యనారాయణ, పున్న వెంకటేష్, మస్న గిరి, అప్పం రాఘవ, బావండ్ల భాస్కర్, బోడ నరేష్, ఎంగలి రఘు, ఎంగలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయాభివృద్ధికి ఐక్యత విరాళం

శ్రీమార్కేండేయ దేవాలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విరాళం అందజేశారు. రాఖీ పౌర్ణమీ పురష్కరించుకుని ఆలయంలో నిర్వహించిన 37వ నూలు పూర్ణిమి గాయాత్రి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రూ. 1.50లక్షల చెక్కును అందజేశారు. అంతకు ముందు రాఘవేందర్‌రెడ్డి మార్కేండేయస్వామికి ప్రత్యేక పూజలు చేయగా ఆలయ నిర్వహకులు ఆలయ మర్యాదలతో రాఘవేందర్‌రెడ్డిని సన్మానించారు. గతంలో దేవాలయాన్ని సందర్శించి ఐక్యత ఫౌండేషన్ తరపున ఆలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హామి ఇవ్వగా గతంలో కొంత, ఈరోజు చివరి విడత విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**బొంరాస్‌పేట్,ఆగస్టు31,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎల్‌ఎచ్‌పిఎస్ అధ్యక్షులు సూర్యనాయక్,నాయకలను పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది.బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలంటూ అనేకసార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నేడు ఎమ్మెల్యే పర్యటన ఉన్నందున నిరసనతెల్పకుండా ఉండేందుకు పోలీస్‌లచే ముందస్తు అరెస్టులు చేయించారని సూర్యనాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు లక్ష్మణ్,రాములు,గణేష్,ఆకాష్ తుల్చ,రాహుల్ తదితరులు పాల్గోన్నారు.


పోలీస్‌లు అరెస్టు చేసిన ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు

## మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన సినీ నటుడు తనికెళ్ల భరణి


మంత్రిని కలిసిన సినీనటుడు తనికెళ్ల భరణీ.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) :**
సినీ నటుడు, రచయిత అయిన తనికెళ్ల భరణి గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రితో తనికెళ్ల భరణి పలు విషయాలపై చర్చించారు. అనంతరం మంత్రి సబితాఇంద్రారెడ్డికి, మంత్రి కుమారుడు యువ నేత కార్తీక్‌రెడ్డికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కుమారుడు కార్తీక్‌రెడ్డి, ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

**కొడంగల్,అగష్టు 31ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది.గురువారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో 30కి పైగా కుటుంబాలు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 30కి పైగామాల కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అద్వర్యంలో సంఘం జిల్లా అద్యక్షులు వెంకటయ్య,మండల అద్యక్షులు నర్సింహులు అద్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో గతంలోఎన్నడూ లేని విధంగా కేవలం 4 సంవత్సరాల్లో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ఎళ్ళవేళలా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయూలో ఉత్సాహంగా రాఖీ కార్యక్రమం

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో రాఖీ ఈవెంట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఏయూ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్-జీ మైక్రోఎంటర్ ప్రైజెస్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. వివిధ విభాగాల విద్యార్థులు ప్రదర్శనలో పర్యావరణ అనుకూలమైన రాఖీలు, రవ్వ లడ్డూలు, డ్రైఫ్రూట్ లడ్డూలు, చాక్లెట్, కప్-కేక్‌లు, గ్రీటింగ్ కార్డులు, మిల్క్‌స్వీట్లు, పూరాన్ పోలీలు తదితర పదార్థాలను విక్రయించారు. తెలంగాణలోని ప్రీమియర్ ప్రైవేటు యూనివర్సిటీ అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు ఈవెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణువందన, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాస్‌చలపతి, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



ఏయూలో రాఖీ ఈవెంట్ సందర్శిస్తున్న రిజిస్ట్రార్ బాలాజీ

# మళ్లీ సిఎం కెసిఆరే : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

### -పూడూరు మండలంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**పూడూరు,ఆగష్టు 31 , ప్రభాతవార్త :**
ఈ సారికూడా మళ్లీ సిఎం కేసిఆరే అవుతారని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి జోస్యం చెప్పారు.మండల సమాచార హక్కుచట్టం కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవనోనిగూడెం వెంకటయ్యతోపాటు ఆయన అనుచరగనం వివిద గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పూడూరు వ్యవసాయ క్షత్రంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చూసి ప్రజలు భారీఎత్తున బిఆర్ఎస్‌వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై శ్రద్ధ చూపలేదని,తెలంగాణ ఏర్పడ్డ అనతి కాలంలోనే రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ యాట్రిక్ సాధించి మూడోసారి అధికారంలోకి వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు.ప్రజల తాగు.సాగునీటికోసం మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,రైతులకు రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం జరిగిందన్నారు.కొత్త,పాత అన్న తేడాలేకుండా వెంకటయ్య వర్గానికి తగిన ప్రాధాన్యతను ఇస్తానని బరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వెంకటయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేయడం హరీశ్వర్‌రెడ్డి కుటుంబానికే సాధ్యమన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వెంకటయ్యతోపాటు దేవనోనిగూడెం,మిట్టకంకల్,అంగడి చిట్టంపల్లి,గొంగుపల్లి,ఎన్కెపల్లి తదితర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన నాయకులకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కే హరీశ్వర్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు ఉదాన్ రావు బుచ్చన్న యాదవ్,వినోద్‌గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీం, ధను,రయీస్ ఖాన్,రాంచెంద్రారెడ్డి,రాంరెడ్డి,టి రాజేందర్,శ్రీనివాస్‌గుప్తా,హరీశ్వర్‌రెడ్డి,అమీర్‌అలీ పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


పూడూరు వ్యవసాయ క్షేత్రంలో దేవనోనిగూడెం వెంకటయ్య డిఆర్ఎస్ కండుదా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

# కల్వకుర్తి గెలుపును కెసిఆర్‌కు కానుకగా ఇస్తాం

### -ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్


గోలిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రణాళికబద్దంగా ముందుకు సాగుతూ కల్వకుర్తిలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ విజయఢంకా మ్రోగించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజయకానుకనందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. 60వేల మంది కార్యకర్తల బలంతో నేతలను సమన్వయం చేసుకుని అసమ్మతికి తావులేకుండా అందరం ఏకతాటిపై నిలబడి ఎన్నికల బరిలోకి దిగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని అభినందించి విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ తిరుగులేనిశక్తిగా ఆవిర్భవించిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ది పథకాలను ప్రజలు ఆదరిస్తున్నందునే బీఆర్ఎస్‌పార్టీలో రికార్డు స్థాయి సభ్యత్వాలు నోచుకుంటున్నాయన్నారు. పార్టీలో నెలకొన్న సమస్యలు సమసిపోయేలా కృషి చేసి ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతామన్నారు. నిబద్దతతో పనిచేసే ప్రతినాయకునికి ముఖ్యమంత్రి కేసీఆర్ పదవులు ఇచ్చి తగిన గుర్తింపునిస్తున్నారన్నారు. దశాబ్దాలకాలంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి పార్టీకి అందించిన సేవలను గుర్తించినందునే ఫుడ్ కమీషన్ చైర్మన్ పదవి వరించిందని ఆయన ఉదహరించారు. అంతకు ముందు గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కుఅనంతరెడ్డి, సురేందర్‌రెడ్డి,రూపం వెంకట్‌రెడ్డి, సురమళ్ళ సుభాష్, నాగిళ్ళ తిరుపతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, టి. రామకృష్ణ, సుమన్‌నాయక్, వస్పుల శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# ముక్కంఠీశ్వరా...మన్నించూ..!

**-నర్సప్పగూడలో శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులు**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన విహెచ్‌పి ,బిజెపి నేతలు**
**-దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**


ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్

**నందిగామ ఆగస్టు31,ప్రభాతవార్త :** నందిగామ మండలం నర్సప్పగూడ వెంకటగిరి కొండపై వెలిసిన పురాతన శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన బుధవారం సాయంత్రం వెలుగులోకి రావడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన సమాచారం తెలిసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ హుటాహుటిన నర్సప్పగూడకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు.గ్రామంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తుతో చర్యలు తీసుకున్నారు.సమాచారం తెలిసిన శంషాబాద్ ఏసిపి రాంచందర్ రావు అదే రోజు రాత్రి గ్రామాన్ని సందర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీసి వెళ్లారు.ఈ సంఘటనపై షాద్‌నగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,విశ్వహింధు పరిషత్ నాయకులతో పాటు పలువురు ఆయా పార్టీలకు చెందిన వారు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు.శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.సంఘటన స్థలాన్ని సైబరాబాదు క్లూస్ టీం సందర్శించి అన్ని కోణాలలో విచారణ చేపట్టారు.ఎది ఏమైన జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో విచారించి విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను పట్టుకుంటామని అంతవరకు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ గ్రామస్థులను,యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.జరిగిన ఘటనను ఖండించిన వారిలో సర్పంచ్ గొవింద్ అశోక్,ఉప సర్పంచ్ కాట్న శేఖర్,జంగిలి కుమార్,సురేందర్,యాదగిరి గౌడ్,బిజెపి నాయకులు మోహన్‌సింగ్,కృష్ణ మోహన్,గ్రామస్థులు ఉన్నారు.

## గురుకుల్‌కు పూర్వవైభవంగా తెచ్చేందుకు కృషి


ఘట్‌కేసర్ గురుకుల్‌లో భవనానికి శ్లాబు పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:**
గురుకుల్ విద్యాసంస్థకు పూర్వవైభవంగా తీసుకురావడానికి పూర్వ విద్యార్థులు, దాతలు కృషి చేయాలని మాజీ సర్పంచ్-జేసీఎస్‌ఎస్ వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్‌లో పలు మరమ్మత్తు, సుందరీకరణ పనులను ఆయన శ్రీకారం చుట్టారు. జనచైతన్య సేవాసమితి సహకారంతో శిథిలావస్థలో గోడలు, పగిలిపోయిన పైకప్పు రేకులతో ఉన్న గురుకుల్‌లో విద్యాభోదన చేయడానికి ఉపాధ్యాయులు, నేర్చుకోవడానికి విద్యార్థులు భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పాత రేకులు తొలగించి నూతన రేకులు వేయించి తరగతి గదులకు రంగులు వేయించామని, భవనానికి శ్లాబ్ వేయించే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గుంతల్లో మట్టిని పోయించి విద్యార్థులకు సౌకర్యవంతగా క్రీడామైదానం ఏర్పాటు చేయించి ధ్యానమందిరానికి రంగులు వేయించాలమన్నారు. గురుకుల్ పూర్వవిద్యార్థులు, దాతలు మందుకు వచ్చి విద్యాసంస్థను అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కబ్జాదారులకు భయపకుండా గురుకుల్ భూములను కాపాడేందుకు పనులు చేపట్టి తన వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, జేసీఎస్‌ఎస్ సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణ, శ్రీశైలంయాదవ్, పొన్నయ్యయాదవ్, బర్ల రాధాకృష్ణ, శశిధరణ్, శ్యామల ముత్యాలు, అబ్దుల్‌ఖయ్యూమ్, మానుక కుమార్, కిషన్‌రావు, నరేశ్, రాజు, ప్రవీణ్‌యాదవ్, శివరాత్రి సురేశ్, శ్రీనివాస్‌గౌడ్, అక్బర్, బానుయాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.